
Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును
బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.


# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 222
పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
గురువారం 11 జనవరి 2024


## సిఎం ను కలిసిన కేశినేని నాని





**విజయవాడ,కలంకౌంటర్ :** ఎన్టీఆర్ జిల్లా, వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి , ఎన్టీఆర్ జిల్లా వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు సమక్షంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని. నందిగామ శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ , తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాష్ పాల్గొన్నారు

## చంద్రబాబు పై కేశినేని నాని కీలక వ్యాఖ్యలు

2013 జనవరి నుంచి టీడీపీ అభివృద్ధి కోసం పని చేస్తూ వచ్చాను. నాటి నుంచి నేటి వరకు పార్టీ కోసం కష్టపడిన తీరు అందరికీ తెలుసు 2014 ఎన్నికల తర్వాత పంచాయతీ ఎన్నికలు, ఇతర స్థానిక సంస్థల ఎన్నికలను నా భుజస్కందాల మీద వేసుకుని చేశాను కొంతమందికి ఆరోజు నెలవారీ జీతాలు కూడా నా చేతుల మీదుగా ఇచ్చాను నా సొంత వ్యాపార సంస్థ కన్నా.. టీడీపీ గెలుపే ముఖ్యంగా పని చేశాను అంతకముందు కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి వచ్చి చాలా మంది గెలుపొందారు టీడీపీలో అన్ని స్థాయి ఎన్నికలలో విజయం కోసం పని చేశాను 2019 ఎన్నికల సమయంలో నాకు సీటు ఇచ్చేందుకు ఇబ్బంది పెట్టారు ప్రజాగ్రహం చూసి ఆ తర్వాత నాకే సీటు ఇచ్చారు నేను అక్రమ సంపాదనకు ఆశపడకుండా పార్టీ, ప్రాంతం కోసం పని చేశాను వ్యాపారం మానుకున్నా.. ఆస్తులు అమ్ముకున్నా.. వ్యాపారం కాకుండా హైదరాబాద్ లో రెండు వేల కోట్ల ఆస్తులు నేను అమ్ముకున్నాను కొన్ని విషయాలలో చంద్రబాబు నా పట్ల ప్రవర్తించిన తీరు వల్ల నేను వ్యాపారం వదిలాను 2019 ఎన్నికలలో నారా లోకేష్ ఓడిపోయారు నేను ఎంపీగా ఇక్కడ గెలిచాను.. ప్రజల అభిమానం పొందాను ఆ తర్వాత వారి మనుషులను పెట్టి.. నన్ను చాలా ఇబ్బంది పెట్టారు మేయర్ ఎన్నికలు వచ్చిన సమయంలో.. చంద్రబాబు అడిగితే ఇన్ ఛార్జిలు ఇష్టం అని చెప్పాను. బోండా ఉమా సతీమణిని పెడుతున్నారా.. అదే జరిగితే చాలా ప్రమాదకరం అని చంద్రబాబు చెప్పారు ఆ తర్వాత నా కుటుంబం నుంచి ఒకరు ఉంటే బాగుంటుందని ఒత్తిడి తెచ్చారు టాటా సంస్థల్లో పని చేస్తున్న నా కుమార్తె శ్వేతను తీసుకువచ్చి పోటీ చేయించాను ఎన్నికల సమయంలో కొంతమంది వ్యక్తులను తీసుకువచ్చి.. నన్ను తిట్టించారు ఎంపీ నానిని చెప్పు తీసుకుని కొడతాను అని ఒక క్యారెక్టర్ లెస్ పర్సన్ అన్నాడు ఒక పొలిట్ బ్యూరో సభ్యుడు నన్ను గొట్టం గాడు అన్నాడు పార్టీ నుంచి ఈ విమ-ర్శలపై కనీసం స్పందన లేదు చంద్రబాబుతో ప్రచారానికి రావద్దని నాకే చెప్పారు సిట్టింగ్ ఎంపీ లేకుండా.. నన్ను తిట్టిన వ్యక్తులతో చంద్రబాబు ప్రచారం చేశారు రాబిన్ శర్మ టీం వచ్చి ఐదు సీట్ల కన్నా ఎక్కువ రావడం లేదని చెప్పారు అయినా నేను చూసుకుంటాను అని ధైర్యంగా ముందుకు అడుగేశాను పార్టీ డబ్బుతో సంబంధం లేకండా.. నా సొంత డబ్బుతో నేను గెలిపించాను ఒక పార్టీ అధ్యక్షుడు.. ఒక పార్టీ ఎంపీని రావద్దంటే భరించా నన్ను చెప్పుతీసుకుని కొడతా అన్నా, గొట్టంగాడు అన్నా భరించా పార్టీలో ఉంటూ ఎన్ని అవమానాలు నేను పడాలి మీకు ఇష్టం లేకపోతే నేనే తప్పుకుంటానని అధ్యక్షుడికి చెప్పాను ముఖ్య నాయకుల ముందే.. ఆరోజు నువ్వే ఉండాలని నాకు చెప్పారు నువ్వే ఎంపీగా ఉంటేనే.. పార్టీకి మంచి జరుగుతుందని ఆయన చెప్పారు రిలీఫ్ ఇవ్వాలని కోరితే.. ఆరోజు ఆయన ఒప్పుకోలేదు నా కుటుంబ సభ్యుడికి ఎంపీ అడిగితే ఇవ్వడంలో తప్పు లేదు విశాఖ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నరసరావు పేట ఎంపీ సీట్లలో కమ్మవారే పోటీ చేస్తారు రాజమండ్రి, ఏలూరు, నరసరావు పేటలో ఇవ్వకుండా.. ఇక్కడ నాకు పోటీగా ఇవ్వడం ఏమిటి నేను ఎక్కడికైనా వెళితే నాయకులు ఆ సభలకు రారు ఆయన వెళితే ఆ నాయకులు అందరూ మాత్రం హాజరవుతారు తిరువూరు సభ నేపథ్యంలో ముగ్గురు వ్యక్తులను నా దగ్గరకు పంపారుసభ బాధ్యతలు ఆయనకు అప్పగిస్తే.. నాని గారు ఎందుకు

- 2లో

## అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి హెూంమంత్రి తానేటి వనితకు ఆహ్వానం



**కొవ్వూరు,కలంకౌంటర్ :** అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి పూజిత అక్షింతలను, ఆహ్వాన పత్రికను రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనితకు అందజేశారు. కొవ్వూరు క్యాంపు కార్యాలయంలో రమణ మూర్తి ఆధ్వర్యంలో ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం బృందం ఆమెకు అందించారు. అనంతరం హెూంమంత్రికి వేదాశీస్సులు ఇచ్చి శేషవస్త్రంతో సత్కరించారు. తానేటి వనిత భవిష్యత్ లో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అంతా మంచే జరగాలని వేద పండితుల బృందం ఆశీర్వదించింది. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ఈ నెల 22న జరిగే అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం అందడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ ప్రజలందరిపైన ఆ శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు శ్రీరామా సొసైటీ చైర్మన్ అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మా ఇద్దరి ఆలోచనలు ఒక్కటే : పవన్‌తో భేటీపై అంబటి రాయుడు



**మంగళగిరి,కలంకౌంటర్ :** ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన క్రికెటర్ అంబటి రాయుడు బుధవారం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. సమావేశం వివరాలను ఎక్స్ (ఇంతకు ముందు ట్విటర్) ద్వారా రాయుడు వెల్లడించారు. "స్వచ్ఛమైన మనసు, ఆలోచనలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చాను. నా ఆలోచనలు, కలలు సాకారమవుతాయని వైసీపీలో చేరా. క్షేత్రస్థాయిలో అనేక గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నా. వ్యక్తిగతంగా సాధ్యమైనంత మేరకు సాయం చేశా. కొన్ని కారణాల వల్ల వైసీపీతో కలసి ముందుకెళ్తే నేను అనుకున్న లక్ష్యాలను సాధించలేనని అర్థమైంది...

- 2లో

## జగన్ రెడ్డి పాలనలో ధరాఘాతం

- 5 ఏళ్లలో ఉత్తరాంధ్రకు ఏం ఒరగబెట్టారు?
- బూతులు తిట్టిన వారికే వైసీపీలో సీట్లు...ఇదొక రోత రాజకీయం
- ఎన్నికల ముందు జగన్ ముద్దులు..అధికారంలోకి వచ్చి గుద్దులు
- గంజాయి, అప్పులు, నిరుద్యోగంలో రాష్ట్రాన్ని జగన్ నెం.1 చేశాడు
- బొబ్బిలి రా..కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు





**బొబ్బిలి,కలంకౌంటర్ :** జగన్ రెడ్డి పాలనలో పెరిగిన నిత్యవసర ధరలతో పేదలు సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకునే పరిస్థితి కూడా లేదని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో బుధవారం నిర్వహించిన రా..కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. "నేడు జనసునామీతో బొబ్బిలి కోట బొబ్బిలి పులిలా గర్జిస్తోంది. ఈ గర్జనకు తాడేపల్లి ప్యాలెస్ పిల్లి వణికిపోతోంది. గతంలో బొబ్బిలి రాజులు ప్రజల కోసం పనిచేశారు..నేడు సైకో స్వార్ధంతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు. 5 కోట్ల ప్రజల భవిష్యత్తు కోసమే రా. ..కదలిరా అని పిలుపునిచ్చా. రోడ్లు కూడా సరిగా లేని సమయంలో ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని రాష్ట్రాన్ని అభివృద్ధిచేశాం. టెలికమ్యూనికేషన్ కు నాంది పలికాం. ఐటీ అభివృద్ధికి బాటలు వేశా. యువతకు అవకాశాలు కల్పిస్తే ప్రపంచాన్ని జయించే శక్తిగా ఎదుగుతారు. హైదారాబాద్ లో అడుగడుగునా నా అభివృద్ధి కనిపిస్తుంది. నేను ఐటీ అభివృద్ధి చేయటం వల్లే అనేక దేశాల్లో తెలుగు జాతి స్థిరపడింది. నాకు కష్టం వచ్చినపుడు 80 దేశాల్లో తెలుగు వారు మద్ధతు తెలిపారంటే అది మన సత్తా. 5 ఏళ్లలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాతియుగం వైపుగా నడిపిస్తున్నారు. మీకు రాతి యుగం కావాలో.. స్వర్ణయుగం వైపు నడుస్తారో నిర్ణయించుకోండి. వైసీపీ పాలనలో అడుగడుగునా అన్యాయాలు, దౌర్జన్యాలే. నూతన సంవత్సరంలో స్వర్ణయుగం కోసం సంకల్పం చేశా. తెలుగు వారికి సంక్రాంతి పెద్ద పండుగ. పెరిగిన నిత్యవసర ధరలతో పేదలు పండుగ చేసుకునే పరిస్థితి లేదు. టీడీపీ హయాంలో సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు ఇచ్చాం. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు 8 రకాల సరుకులు ఇచ్చాం. అన్న క్యాంటీన్ ద్వారా రూ.5కే పేదలకు మూడు పూటలా అన్నం పెట్టాం. జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లు మూసేసి పేదల పొట్టకొట్టారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభిస్తాం. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్. 1983లోనే రూ.2లకే కిలో బియ్యం, సగం ధరకే చీర, దోవతి, పక్కా ఇళ్ల నిర్మాణం వంటి పథకాలకు శ్రీకారం చుట్టారు. నేను చంద్రన్న భీమా, విదేశీ విద్య, పెళ్లికానుక వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ రెడ్డిగ వాటినీ రద్దు చేశారు.

**పన్నుల పోటు..ధరల పెంపుతో నడ్డి విరుస్తున్న జగన్..** వైసీపీ అధికారంలోకి వచ్చాక పన్నుల పోటుతో.. ధరల పెంపుతో ఈ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తున్నోంది. ఆర్టీసీ బస్సు ఛార్జీలు, పెట్రోల్, డీజీల్ ధరలు విపరీతంగా పెంచారు. టీడీపీ హయాంలో కరెంట్ చార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ ఇచ్చాం. జగన్ రెడ్డి 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు..కానీ సక్రమంగా కరెంట్ ఇవ్వటం లేదు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చాం.. నేడు అది కూడా ఇవ్వటం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కరెంట్ చార్జీలు తగ్గిస్తాం. సోలార్ విద్యుత్ ని ప్రోత్సహిస్తాం. విజయనగరం జిల్లాకు 50 వేల సోలార్ పంపు సెట్లు ఇచ్చాం. మద్యం రేట్లు పెంచి నాసికరం మద్యంతో ఆడబిడ్డల మాంగళ్యాలతో ఆడుకుంటున్నారు. రూ.50 ఉన్న క్వార్టర్ బాటిల్ రూ.200 పెంచారు. రూ. 150లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి.? ఎన్నికల ముందు జగన్ రెడ్డి మద్యపాన నిషేధం చేస్తానన్నడా లేదా? మద్యపాన నిషేదం చేస్తేనే ఓట్లడుగుతానని చెప్పాడా లేదా? మరి చేశాడా? మద్య నిషేదం చేయకపోగా 25 ఏళ్లకు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. చెత్తపై పన్ను వేసిన చెత్త మఖ్యమంత్రి జగన్ రెడ్డి.

**అప్పుల అప్పారావు...జగన్ :** పెట్రోల్, డీజీల్ ధరలు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ నెం1. రైతుల అప్పుల ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ నెం.1. జగన్ ఒక అప్పుల అప్పారావు రూ.13 లక్షల కోట్లు అప్పులు చేశారు. అవి జగన్ మోహన్ రెడ్డి కడతాడా? ఓడిపోతే ఎక్కడికి పారిపోతాడే తెలీదు. అప్పులు మనమే కట్టాలి. గంజాయి, డ్రగ్స్ రవాణాలో కూడా ఏపీనే టాప్. గంజాయి, డ్రగ్స్ కి అలవాటు అయితే మన పిల్లల భవిష్యత్తు ప్రమాదంగా మారుతుంది. జగన్ రెడ్డి గంజాయిపై ఒక్క సారైనా సమీక్ష చేశారా? నేను ఉచితంగా ఇసుక ఇస్తే విమర్శలు చేశారు. నేడు ఇసుక దొరుకుతుందా.? మీ పొలాల్లో మట్టిని కూడా వైసీపీ నేతలు తినేస్తున్నారు. కోర్టు దిక్కరణ కేసుల్లో కూడా ఏపీనే నెం. 1.

**ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు :** ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అన్నాడు..డీఎస్సీ అన్నాడు ఇచ్చాడా? ఒక్క ఉద్యోగమైనా ఇచ్చాడా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. జాబు రావాలంటే బాబు రావాలి. యువతకు ఉద్యోగాలిచ్చే బాధ్యత టీడీపీ %--% జనసేన తీసుకుంటుంది. యువగళం నిధి కింద నెలకు రూ.3 వేల భృతి ఇస్తాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. వర్క్ ఫ్రం హెూం విధానం తీసుకొస్తాం. నియోజకవర్గాల్లో వర్క్ స్టేషన్లు కడతాం.

**డ్రాయర్ కూడా లేని నిరుపేద జగన్ :** జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో రివర్స్ లో టాప్ లో పెట్టాడు. కానీ జగన్ ఆదాయం మాత్రం టాప్. దేశంలోకెల్లా రిచెస్ట్ సీఎం జగన్. కానీ 5 ఏళ్లలో పేదల ఆదాయం పెరిగిందా? వారి జీవన ప్రమాణాలు పెరిగాయా? 5 ఏళ్లలో దోచుకోవాల్సిదంతా దోచుకుని నిరుపేదనని, పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం అంటున్నారు. నేను పెత్తందారుడుని అంట.. జగన్ నిరుపేద అంట. ఆయనకు సాక్షి పేపర్, సాక్షి టీవీ లేదంట.. ప్యాలెస్ లు, ప్యాక్టరీలు కూడా లేవుం అంట. కనీసం డ్రాయర్ కూడా లేని నిరుపేద జగన్. ముద్దులకు మురిసిపోయి ఓట్లు మీరు గుద్దారు. రూ.200 ఉన్న ఫించన్ రూ.2 వేలకు పెంచిన ఘనత టీడీపీదే. కానీ ఫించన్ రూ.1000 నుంచి రూ. 3 వేలకు పెంచానని జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. రూ.3 వేలు పెంచుతానని ఫించన్ పై మాట తప్పి ప్రతి ఫించన్ దారుడికి జగన్ రూ.30 వేలు బాకీ పడ్డాడు. చరిత్రలో మొదటి సారిగా కిడ్నీ, తలసేమియా బాధితులకు, మత్స్యకారులకు, డప్పుకళాకారులకు 50 ఏళ్లకే ఫించన్ ఇచ్చాం. హిజ్రాలకు ఫించన్ ఇచ్చిన ఘనత కూడా టీడీపీదే.

**ఉత్తరాంధ్రలో పెత్తందార్ల పెత్తనం ఏంటి :** ఉత్తరాంధ్ర టీడీపీకి కంచుకోట. వెనుకబడిన వర్గాలు అధికంగా ఉండే ప్రాంతం ఉత్తరాంధ్ర. ఉత్తరాంధ్రలో మళ్లీ బీసీల రాజ్యం వస్తుంది. టీడీపీ - జనసేన ప్రభుత్వం బీసీలను అన్ని విధాలా ఆదుకుంటుంది. ఉత్తరాంధ్రకి విజయసాయి రెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలను జగన్ సామంతరాజులుగా నియమించారు. బీసీలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఈ పెత్తందార్ల పెత్తనం ఏంటి? ఉత్తరాంధ్ర నుంచి బీసీ నాయకుడు ఎర్రన్నాయుడిని కేంద్రమంత్రిని చేసిన ఘనత టీడీపీది. కిమిడి కళా వెంకట్రావు సహా అనేక మందికి మంత్రి పదవులిచ్చాం. ఉత్తరాంధ్రకు నీళ్లు, పరిశ్రమలు తెచ్చి మౌళిక సదుపాయాలు కల్పించి యువతకు ఉపాధి కల్పిస్తాం.

**ఉత్తరాంధ్ర ఆస్తులపైనే శ్రద్ద..ప్రజలపై కాదు :** విశాఖ కేంద్రంగా అన్ని ప్రాంతాల్ని అభివృద్ధి చేసి ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేస్తాం. టీడీపీ హయాంలో రూ.1,600 కోట్లు ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశాం. కానీ నేడు ఒక్క రూపాయైనా జగన్ ఖర్చు చేశాడా? ఒక్క ప్రాజెక్టు పూర్తి చేశారా? మద్దువలస, తారకరామ, తోటపల్లి, వంశధార వంటి ప్రాజెక్టులన్నీ టీడీపీ హయాంలో పూర్తి చేశాం. నేడు అన్ని ప్రాజెక్టులన్నీ నిర్వీర్యం చేశారు. శ్రీకాకుళంలో మహేంద్ర తనయ ఆఫ్ సోర్స్ ప్రాజెక్టు పూర్తి చేయలేదు. తోటపల్లి ప్రాజెక్టు ద్వారా 2 లక్షల ఎకరాలకు నీరివ్వొచ్చు. తోటపల్లిని ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చి చివరి ఆయకట్టు దాకా నీరిస్తాం. జగన్ రెడ్డికి ఉత్తరాంధ్రలో ఉన్న ఆస్తులపై తప్ప ప్రజలపై ప్రేమ లేదు. విశాఖలో రూ.40 వేల కోట్ల ఆస్తులు కొట్టేశారు. ఎక్కడ భూమి కనపడితే అక్కడ జగన్ కన్ను పడుతుంది. మెడపై కత్తి పెట్టి బెదిరించి ఆస్తులు రాయించుకుంటున్నారు.

**భూరక్షణ చట్టం కాదు..భక్షణ చట్టం :** మన పట్టా పాసు పుస్తకాలపై జగన్ బొమ్మేంటి? ఆయనేమైనా మీతాత తరపు బంధువా? లేక మీ అమ్మమ్మ తరపు బంధువా? నిద్ర లేస్తుండగానే ఆయన బొమ్మ చూడడానికి ఆయనేమైనా వెంకటేశ్వరస్వామా? సర్వే రాళ్లపై బొమ్మలు ఏంటి? జగన్ తీసుకొచ్చింది భూ రక్షణ చట్టం కాదు.. భక్షణ చట్టం. అది వస్తే మీ భూములు మీ పేర్ల మీద ఉండవు. రికార్డులు తారుమారు మీ భూముల్ని కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎట్టి పరిస్తితుల్లో దీన్ని ఆమోదించం. టీడీపీ అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు చేస్తాం. విజయనగరంలో గిరిజన యూనివర్సిటీ తెచ్చాం..కానీ దాన్ని నేటికి పూర్తి చేయలేదు. బోగాపురం ఎయిర్ పోర్ట్ ను పూర్తి చేయలేదు. భావనపాడు పోర్టును నేను ప్రారంభిస్తే పేరు మార్చి మళ్లీ శంకుస్థాపన చేసి అమ్మకునే పరిస్థితికి వచ్చారు. విశాఖను ఆర్థిక రాజదానిగా, ఐటీ రాజధానిగా, టూరిజం క్యాపిటల్ గా తయారు చేయాలని నేను సంకల్పిస్తే జగన్ రెడ్డి దాన్ని గంజాయి, క్రైమ్ క్యాపిటల్ మార్చారు. అందరి ఆమోదంతో అమరావతి రాజధానిగా ఏర్పాటు చేశాం. జగన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. వైసీపీ సినిమా అయిపోయింది. వైసీపీ ఓడిపోతేనే రాష్ట్రం గెలుస్తుంది. వచ్చే ఎన్నికలు 5 కోట్ల ప్రజలకు జగన్ కి మద్య యుద్ధం. ఈ యుద్దంలో రాష్ట్ర ప్రజలే గెలవాలి.

**మీ ఇంట్లో చెత్త పక్క ఇంట్లో బంగారం అవుతుందా? :** ఓటమి భయంతో జగన్ రెడ్డి ఎమ్మెల్యేలను మార్చుతున్నారు. అందితే జుట్టు అందకపోతే కాళ్లు పట్టుకునే రకం జగన్ రెడ్డి. కొంతమంది మంత్రులకు కూడా సీటివ్వలేదు. కోడిగుడ్డు మంత్రికి సీటు ఇవ్వలేవు. ఆయన సొంత నియోజకవర్గంలో చెత్త అని తేలాక ఆయన్ని మరొక నియోజకవరంలో వేస్తే ప్రజలు అంగీకరిస్తారా? మీ ఇంట్లో చెత్త పక్కింట్లో వేస్తే బంగారం అవుతుందా? రాజాం ఎమ్మెల్యేని పాయకరావుపేటకి మార్చారు. కానీ అగ్రవర్ణాల వారిని మాత్రం మార్చకుండా జగన్ బతిమాలాడుకుంటున్నాడు. బడుగు బలహీన వర్గాల నాయకత్వాన్ని జగన్ రెడ్డి అడ్డుకునే కుట్ర చేస్తున్నారు. సామాజిక న్యాయం అంటే ఇదేనా? 80 మంది ఎమ్మెల్యేలు మార్చుతామంటున్నారు, 80 చోట్ల వైసీపీ ఓడిపోతుందంటే ప్రభుత్వం టీడీపీ జనసేనదే మరో డౌట్ లేదు. దొంగ ఓట్లపై మేం ఈసీకి ఫిర్యాదు చేస్తే వాళ్లే ఆశ్యర్యపోయారు. రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారు. మీ ఓటుకు కూడా రక్షణ లేదు. ఎన్నికల వరకు అప్రమత్తంగా ఉండండి. యువత సైకిలెక్కి ప్రజల్ని చైతన్యం చేయాలి.

## పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





**వైరా (ఖమ్మం జిల్లా),కలంకౌంటర్ :** పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సంతూర్ ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయని ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పాల్గొని రక రకాల ముగ్గులను వేసి పల్లిపాడు గ్రామంలో సంక్రాంతి పండుగను ముందుగానే వచ్చిందా అనేలా పండగ వాతావరణాన్ని సృష్టించారు.పోటీలో పాల్గొన్న మహిళల్లో మొదటి బహుమతి కృష్ణ జిల్లా తిరువూరు గ్రామానికి చెందిన తోట రాణికి, ద్వితీయ బహుమతి బోనకల్ మండలం జానకీపురం కి చెందిన బండి ఉమా రాణికి, తృతీయ బహుమతి ఖమ్మం కి చెందిన పి.శ్రావణికి రాగా కన్సలేషన్ బహుమతుల్లో (1)పి.నాగమణి,(2)షేక్ సానియా మీర్జా,(3)పి.స్వరూప,(4)డి.శ్రీలక్ష్మి,(5) సిహెచ్.శిరీష,(6) ఎం.సంధ్య,(7) ఎన్.సుప్రియ,(8) యస్.రోజా,(9) ఏ.ప్రసన్న,(10) ఆర్.ఉమా మహేశ్వరీ లకు వచ్చాయి.ఈ కార్యక్రమంలో సంతూర్ వైరా డిస్ట్రిబ్యూటర్ వనమా వెంకటేష్,సేల్స్ మెన్ వెంకటేష్, నల్లగొర్ల భరత్ జడ్జెస్ మిటపల్లి మహాలక్ష్మి,వి.జ్యోతి,ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు షేక్ రహీం,ఎనుగంటి నరేంద్ర కుమార్,షేక్ రఫీ,కొండా సురేష్, కొండా సైదరావు,సయ్యద్ మీరా సాహెబ్,గుత్తా మురళి,మేడా మోహన్ రావు,గుర్రం అప్పారావు,మేడా ఉపగ్న,గుత్తా కృష్ణయ్య, మేడా నరసింహ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రికి వినతిపత్రం అందించిన అంగన్వాడీ కార్యకర్తలు



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండల పరిధిలోని చిరువోలు గ్రామంలో సీనియర్ బిజెపి నాయకులు బుచ్చిరాజు ఇంటి వద్ద కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ జలమార్గాలు పర్యాటకశాఖ మంత్రి శ్రీపాద యశో నాయక్ కి అంగనవాడి సమస్యలపై అవనిగడ్డ ప్రాజెక్టు లీడర్ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు..

## హెచ్ఐవి బాధిత పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ - కర్లపాటి ట్రస్ట్




**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ స్వామి రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో హెచ్ఐవి బాధిత పిల్లలకు జనవరి మాసానికి పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ట్రస్ట్ సిబ్బంది చేత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు ఆయన సమాచారాన్ని అందజేశారు. స్వామి వారి ఆశీస్సులతో ట్రస్టు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరు వేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని బాలలకు అందజేస్తున్నామని అన్నారు. కాగా ఈ కార్యక్రమంలో శ్రేయస్సు సిబ్బంది కోటి, విజయ్ కుమారి, లక్ష్మి, ట్రస్ట్ సిబ్బంది రాజ్యలక్ష్మి, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిషత్ గ్యారంటీ కార్యక్రమంలో వెనిగండ్ల రాము



**గుడివాడ,కలంకౌంటర్ :** బాబు ష్యూరిటి భవిషత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగు దేశం పార్టీ గుడివాడ నియోజికవర్గం ఇన్చార్జ్ వెనిగండ్ల రాము గుడ్లవల్లేరు మండలం చిత్రం, పెంజంద్ర గ్రామాలలో గడప గడపకు తెలుగు దేశం కార్యక్రమాన్ని నిర్వహంచారు. శాసనసభ మాజీ సభ్యులు రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు జనసేన నియోజికవర్గ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టీడీపి అద్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరిలు వెనిగండ్ల రాముతో పాటు పాల్గొని అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ మినీ మ్యానిఫెస్టో ని ప్రజలకు వివరించారు.

# వైభవంగా శాంతి కళ్యాణం

**గన్నవరం,కలంకౌంటర్ :** లోకకళ్యాణార్థం గన్నవరంలో టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్ చేస్తున్న మహాచండీ యాగం చివరిరోజైన బుధవారం శాంతికళ్యాణం వైభవంగా జరిపారు. లోకకల్యాణార్థం, రానున్న ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీ సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో యార్లగడ్డ మహాచండీ యాగం చేపట్టారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని టీడీపీ కార్యాలయం ఆవరణలో ఈనెల 7వ తేదీ మహాచండీ యాగం ప్రారంభంకాగా నాలుగు రోజులపాటు జరిగిన ఈ క్రతువు బుధవారం శాంతికల్యాణంతో ముగిసింది. బుధవారం వేకువజామున 4 గంటలకు యార్లగడ్డ వెంకట్రావ్, జ్ఞానేశ్వరి దంపతులు యజ్ఞకులుగా చండీహెూమం, మహాసుదర్శన హెూమం చేసిన అనంతరం నక్షత్రనవగ్రహహెూమం జరిపారు. ఉదయం 6.45 గంటలకు యజ్ఞస్వామి దేవుళ్ళ మణికంఠశర్మ ఆధ్వర్యంలో 30మంది ఋత్విక్కుల వేదమంత్రోచ్చారణ మధ్య ఎర్రటి పట్టువస్త్రంలో గంధపుచెక్క, పంచలోహాలు, కర్పూరం, యాలుకలు తదితర హెూమద్రవ్యాలను హెూమగుండానికి సమ్పర్పించి మహాపూర్ణాహుతి జరపటంతో యాగక్రతువు పూర్తయ్యింది. అనంతరం యార్లగడ్డ వెంకట్రావ్, జ్ఞానేశ్వరి దంపతులు పీటల పై కూర్చుని శాంతికళ్యాణం జరిపారు. అనంతరం యాగం నిర్వహించిన యార్లగడ్డ దంపతులకు పండితులు ఆశీర్వచనం అందించారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆళ్ల



గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, కొల్లా ఆనంద్, తగరం కిరణ్, బడుగు జాన్సీ, గూఢపాటి తులసీమోహన్, గుండపనేని ఉమాప్రసాద్, తుల్లిమిల్లి జాన్సీ, బేతాళ ప్రమీలారాణి, తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఎమ్మెల్యే కొడాలి నాని-చిన్ని సోదరుల ఆధ్వర్యంలో. ఎన్టీఆర్ టూ వైఎస్ఆర్. సంబరాలు

- ఈనెల11వ తేదీ నుండి15వరకు జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు.



**గుడివాడ,కలంకౌంటర్ :** ఎమ్మెల్యే కొడాలి నాని-చిన్ని సోదరుల ఆధ్వర్యంలో గత తొమ్మిదేళ్లుగా గుడివాడ కే కన్వెన్షన్ ప్రాంగణంలో జరుగుతున్న ఎన్టీఆర్ టూ వైయస్సార్, మన ఊరు-మన సంక్రాంతి సంబరాలు రేపటినుండి ప్రారంభం కానున్నాయి. సంక్రాంతి సంబరాల వివరాలను కే కన్వెన్షన్ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఎన్టీఆర్ టూ వైఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు మీడియాకు తెలియజేశారు. 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు మన ఊరు మన సంక్రాంతి సంబరాలు జరుగుతాయన్నారు. సంబరాల నిర్వహణ ఏర్పాట్లన్ని పూర్తి అయ్యాయని పార్టీ నాయకులు తెలిపారు. గురువారం ఉదయం గో పూజలు నిర్వహించి జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు ప్రారంభమవుతాయని, రెండు పళ్ళ విభాగం నుండి సీనియర్ విభాగం వరకు మొత్తం 9 కేటగిరీలలో జరిగే పోటీల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాక తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి పశు పోషకులు ప్రదర్శనలో పాల్గొనడం ఆనవాయితీ అని పార్టీ నాయకులు తెలిపారు. ప్రదర్శనలు తిలకించేందుకు వేలాదిగా వచ్చే ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని ఎన్టీఆర్ టు వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. మీడియా సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోర్ల శ్రీను, సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, గాదిరెడ్డి రామలింగారెడ్డి, కొంకితల ఆంజనేయ ప్రసాద్, అల్లం రామ్మోహన్రావు, ఎన్టీఆర్ టు వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాలడుగు రాంప్రసాద్, వల్లూరిపల్లి సుధాకర్ పలువురు పశుపోషకులు పాల్గొన్నారు.

# మోపిదేవి స్వామివారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి





**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామంలో స్వయంభుగా విరుజల్లుతున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ జలమార్గాలు పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీపాద యశో నాయక్ బుధవారం స్వామివారిని దర్శించుకున్నారు.. ఆలయ వేద పండితులు నండూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యేశ్వర శర్మ ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత స్వామి వారి నాగపట్టలో పాలు పోసి మూలవిరాట్ అయిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని, శ్రీ వల్లి దేవసేన అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం మంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామి వారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి, బిజెపి సీనియర్ నాయకులు చిరువోలు బుచ్చిరాజు, దేవస్థానం అధికారులు సూపర్నెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ అర్చకులు బుద్దు సతీష్ శర్మ, బుద్ధ ఫణి కుమార్ శర్మ,తహసిల్దారు నవీన్ కుమార్, ఎండిఓ శ్రీనివాసరావు,మోపిదేవి సర్పంచ్ మేరీ రాణి , మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయం రసవత్తరం

- పార్టీ పిరాయింపులు ఒక పక్క, మరో వైపు అసమ్మతి
- ప్రతి అంశం సానుకూలంగా మార్చుకుంటున్న వర్మ

**పిట్టలవాని పాలెం(బాపట్లజిల్లా),కలంకౌంటర్ :** ఎన్నికలు సమీపిస్తున్న వేళ బాపట్ల రాజకీయాలు రసకందాయం లో ఉన్నాయి. అధికార పార్టీ లో మాజీ లు మొత్తం రెడ్డి సామాజిక వర్గానికి టికెట్ కేటాయింపు చేయాలి అని రాజధానిలో మంతనాలు చేస్తున్నారు. కానీ అధినేత జగన్ మాత్రం కులాల ప్రాతిపదికన మాత్రం సిట్టింగ్ లు కేటాయింపు చేయాలి అని అలా చేస్తే గెలుపు ఎంత వరకు సాధ్యం అని ఆరా తీస్తున్నట్లు కొంత మేర సమాచారం ఉంది. బాపట్ల లోని ద్వితీయశ్రేణి నాయకులు తమ బుర్రలకు పదును పెట్టి ప్రభుత్వ సలహాదారు ని కలిసి ఇక్కడి పరిస్థితి ఎలా ఉందో సవివరంగా వివరిస్తున్నారు. ఇప్పటి వరకు వెళ్లిన వారు మాత్రం సిట్టింగ్ పని తీరుకు విసుగుచెంది, తాము ఎంత పార్టీ కోసం కష్టపడిన ఫలితం లేదు అని నిరాశ చెందినవారే కావటం గమనార్హం. అసలు కలిసిన వారు ఏమి చెప్పారు?అనేది ప్రశ్నర్ధకం గా మారింది. అసలు అధికార పార్టీ లో ఇప్పటివరకు ద్వితీయ శ్రేణి నాయకులు శాసనసభ్యుడు గా అర్హత పొందిన నాయకులు లేమి బాపట్ల లో మాత్రం తీవ్రంగా తయారు అయ్యింది. దీనితో సంవత్సరం క్రితం వరకు సాఫీగా సిట్టింగ్ ప్రయాణం సాగింది.ఈ సంవత్సర కాలం నుండి మాజీ మంత్రి తనయుడు నియోజకవర్గ స్థాయిలో అసమ్మతి నాయకులలనుదగ్గరకు తీసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వచ్చారు. ఎన్నికలుసమీపించిన వేళ వైసీపీ పార్టీ బాపట్ల అభ్యర్థి రేస్ లో ఆయన తన పరిధిలో చక్రం తిప్పుతూ సిట్టింగ్ పై అధిష్టానం ఆలోచనలో పడే విధంగా చేశారు. దీనికి ప్రధాన కారణం పార్టీ రహితంగా యువత, తన తండ్రి సమయంలో ఉన్న నాయకులు అందరూ ఆయనకు దగ్గర కావటమే అనేది బహిరంగ సత్యం. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి అంగ బలం, అధికార పార్టీ అసమ్మతి నాయకులను దగ్గర చేసుకోవటం లో సఫలీకృతం అయ్యారు. టీడీపీ పార్టీ బలంగాతయారు అవటానికి సిట్టింగ్ కారణం అంటూ హై కమాండ్ కి ఇక్కడి నుండి కొంత సమాచారం చేరవేయటం లో




అసమ్మతి నాయకులు విజయం సాధించారు. అయితే ఇప్పటి పరిస్థితి ని బట్టి మాజీ మంత్రి కుటుంబ సభ్యులు అయితే విజయం అందుకోవడానికి అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం సిట్టింగ్ పై అసమ్మతి నాయకులు,తనకున్న వర్గం తో అతి తక్కువ సమయం లో పార్టీ ముందుకు వెళ్ళటానికి అవకాశం ఉంది అనేది ప్రజలలో భావన. అయితే సిట్టింగ్ కాకుండా ఇంకా మాజీ మంత్రి సామాజిక వర్గం కు చెందిన వారు కొత్తగా బాపట్ల వస్తే ఫ్యానుకు రెక్కలు ఊడటం తప్పదు అనేది బహిరంగ రహస్యం. ఇస్తే సిట్టింగ్ లేక మాజీ మంత్రి కుటుంబం అయితే నే అధికార పార్టీ కి కొంత మేర అవకాశం కలిగించే అంశాలు. ప్రతి పక్షంలో మాత్రం రోజు రోజుకు ఊపు పెరిగి గెలుపు అవకాశాలు మిన్నంటుతున్నాయి. మరి అధికార పార్టీ అధిష్టానం త్వరగా టికెట్ విషయం తెలిస్తే గెలుపు తథ్యం. లేకుంటే రాష్ట్రం లో ప్రథమంగా ఓటమి చెందేది బాపట్ల అనేది విశ్లేషకులు భావన. ముఖ్యమంత్రి175 గెలవాలని టార్గెట్.ఇలాగైతే చివరకు ప్రతిపక్ష హెూదా కూడా కష్టమే అనే విధంగా పార్టీ పరిస్థితి మారింది. ఇది ఇప్పటి వరకు జరుగుతున్న విశ్లేషణ మాత్రమే.

## మా ఇద్దరి ఆలోచనలు ఒక్కటే : పవన్‌తో భేటీపై అంబటి రాయుడు

(మొదటిపేజీ తరువాయి)

ఈ విషయంలో ఎవరినీ తప్పుబట్టడం లేదు. నా ఆలోచన, వైకాపా ఆలోచనలు భిన్నంగా ఉన్నాయి. ఎన్నికల్లో ఫలానా స్థానం నుంచి పోటీ చేయాలని అనుకోలేదు. ఇక రాజకీయాలకు దూరంగా ఉండాలనుకున్నా. అయితే.. నిర్ణయం తీసుకునే ముందు ఒకసారి పవన్ అన్నను కలవమని నా స్నేహితులు, శ్రేయోభిలాషులు సలహా ఇచ్చారు. ఆయన సిద్ధాంతాల గురించి తెలుసుకోమన్నారు. అందుకే పవన్‌ను కలసి మాట్లాడా. జీవితం, రాజకీయాలతో పాటు ఆయన్న అర్థం చేసుకొనేందుకు ప్రయత్నించా. మా ఇద్దరి ఆలోచనల్లో సారూప్యత కనిపించింది. ఆయన్ను కలిసినందుకు చాలా సంతోషంగా ఉన్నా. ఇంటర్నేషనల్ క్రికెట్ లీగ్ కోసం త్వరలోనే దుబాయ్ వెళ్తున్నా. నేను ఎక్కడ ఉన్నా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా ఉంటానని పోస్ట్ చేశారు.

## అంగన్వాడీ ఉద్యోగుల కు నోటీసులు



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండల పరిధిలోని అంగనవాడి టీచర్ల ఇంటి తలుపులకు నోటీసులు కట్టిన రెవెన్యూ అధికారులు గత 29 రోజులుగా సమ్మెబాటలో ఉండి విధులకు రాకపోవడంపై గల కారణాలను పది రోజుల్లో తెలియజేయాలని లేనియెడల విధుల నుండి శాశ్వతంగా తొలగించడం జరుగుతుందని నోటీసులు అందజేశారు....


## జిల్లా గౌరవాధ్యక్షులుగా చెన్నకేశవరావు





**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గా చక్కా చెన్నకేశవరావు ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెంట్రప్రగడ వీరాంజనేయులు , ప్రధాన కార్యదర్శి గా వేముల శ్రీనివాస్ , కోశాధికారి గా ఘంటసాల రాజమోహన్ (కన్నయ్య) లను నియమించారు.త్వరలోనే జిల్లాలోని 25 మండలలో గల ఆర్యవైశ్య సంఘ పెద్దలను సంప్రదించి పూర్తి కమిటీని పూర్తి చేస్తానని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు సన్నిధి సాయి తెలిపారు.

## చంద్రబాబు పై కేశినేని నాని కీలక వ్యాఖ్యలు



(మొదటిపేజీ తరువాయి)

ఇన్ వాల్వ్ అవుతున్నారని లోకేష్ అన్నారంట నేను ఎప్పుడూ టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొనలేదు సన్నాహక సభ కోసం వెళితే... రౌడీ మూకలతో నన్ను కొట్టించాలని చూశారు నా కుటుంబ సభ్యుడితోనే నాపై దాడి చేయాలని లోకేష్ అనుకున్నాడు నేను ఏం తప్పు చేశాను.. పార్టీకి ఏం అన్యాయం చేశాను జైల్లో ఉంటే మీ కుటుంబానికి నేను అండగా ఉన్నాను కదా ఇవన్నీ చూస్తే.. చంద్రబాబు మోసగాడని నాకు అర్దం అయ్యింది చివరకు మా కుటుంబాల మధ్య కూడా చిచ్చు పెట్టారు స్పీకర్ కి రాజీనామా లేఖను మెయిల్ ద్వారా పంపాను టీడీపీకి కూడా త్వరలోనే రాజీనామా చేస్తాను ఈరోజు మర్యాదపూర్వకంగా నేను ముఖ్యమంత్రిని కలిశాను ఎంపీగా నేను సీఎం సభల్లో పాల్గొనాల్సి ఉన్నా.. టీడీపీ పెద్దలు వద్దంటే ఆగిపోయాను ఈరోజు నన్ను సీఎం బాగా రిసీవ్ చేసుకున్నారు.. కలిసి పని చేద్దాం అన్నారు చంద్రబాబు అనే వ్యక్తి పచ్చి మోసగాడు.. ఈ రాష్ట్రానికి పనికిరాని వ్యక్తి జనం ఏనుకుంటారో నాకు తెలియదు.. జగన్ పేదల పక్షపాతి కోవిడ్ వల్ల అభివృద్ధి అనుకున్నస్థాయిలో చేయలేకపోయారు రెండు లక్షల కోట్ల రూపాయలు పైగా ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డితో కలిసి ప్రయాణించాలని నిర్ణయించుకున్నాను ఇక నుంచి ఆయనతో కలిసి పయనిస్తాను గతంలో చంద్రబాబును నేను ఎప్పుడూ టిక్కెట్ అడగలేదు విజయవాడ అంటే పిచ్చి ప్రేమ.. అభివృద్ధి చేయాలనేదే నా లక్ష్యం వెంకయ్యనాయుడు, సుజనా చౌదరి సహకారంతోనే ఎయిర్ పోర్టు అభివృద్ధి చేశా చంద్రబాబు విజయవాడకు వంద కోట్లు కేటాయించారేమో చూపించండి నేను కేంద్రం నుంచే నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా షాజహాన్ తాజ్ మహల్ కట్టాడు.. చంద్రబాబు అమరావతి కట్టాడు అనిపించుకోవాలని చంద్రబాబు తపన చంద్రబాబు విజయవాడ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదు ఆనాడే అమరావతి అభివృద్ధి సాధ్యం కాదని చెప్పినా వినలేదు.

# కడపలో కలంకౌంటర్ క్యాలెండర్ ఆవిష్కరణ





**కడప,కలంకౌంటర్ :** కడప నగరంలో మయూరా గార్డెన్ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ v 206 a సభ్యులతో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ విభాగం వైస్ చైర్మన్ పడుచురి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కలం కౌంటర్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల వినూత్న కోలన్న ప్రదర్శనతో సమ్మె

**కందుకూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల చూపుతున్న మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్మికులు కోలన్నలతో వినూత్నంగా బుధవారం స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్లో సమ్మెను కొనసాగించారు. సమ్మె శిబిరం వద్ద చేపట్టిన కోలన్న నృత్యం ప్రజలను ఆలోచింప చేసింది. తమ సమస్యలు పరిష్కారం కోసం తమ పనులను సైతం పక్కన బెట్టి రోడ్డెక్కిన దుస్తుతి ప్రజలకు అర్థమయ్యేలా సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడుతూ కరోనా ఆపత్కాలంలో మున్సిపల్ కార్మికులను ఉన్నత శిఖరాలకు పొగిడిన వారికి తమ సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశం లేకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు మున్సిపల్ కార్మికుల సమ్మెలో రోజురోజుకీ వినూత్నమైన కార్యాచరణ రూపొందించుకొని ముందుకు పోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇకనైనా జగన్ ప్రభుత్వం దిగివచ్చి వారి సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర నాయకత్వంతో చర్చలు సఫలమయ్యే విధంగా కొనసాగించి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం సమ్మె శిబిరం వద్ద నుండి కొలన్నతో పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ బొమ్మ, డిపో సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆనంద మోహన్, సిఐటియుసి నాయకులు ఎస్.ఏ.గౌస్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాకుమాని రమణమ్మ, పులి నాగేశ్వరరావు, మెండా మహీంద్రా, సిఐటియు మున్సిపల్ నాయకులు శేషమ్మ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దానాల్లో లోకెల్లా రక్తదానం మిన్న - సబ్ కలెక్టర్ విద్యాధరి

- రాష్ట్రంలోనే అత్యధికంగా 130 మంది రక్తదానం



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ సందర్భంగా జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా బుధవారం సబ్ కలెక్టర్ వారి కార్యాలయము నందు సబ్ కలెక్టర్ విద్యాధరి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. రక్తదాన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ విద్యాధరి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆమెతోపాటు మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, పట్టణ ఎస్సై ఎస్కే హనీఫ్, డిఎల్ఓ పద్మజ రక్తదానం చేశారు. రాష్ట్రంలో జరిగిన రక్తదాన కార్యక్రమాల్లో కందుకూరులో అత్యధికంగా 130 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ విద్యాధరి మాట్లాడుతూ దానాల్లోకెల్లా రక్తదానం మిన్న అని, ఒకరి రక్తదానంతో మరొకరికి ప్రాణదానం జరుగుతుందని ఆమె అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఈ విధంగా గౌరవించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 12వ తారీకు జరిగే మానవహారాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రకాశంఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు,పట్టణంలోని యువత పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా సూపరిడెంట్ డాక్టర్ శకుంతల, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ చన్నా రామాంజనేయులు,సురేష్ రెడ్డి, ముప్పవరపు కిషోర్, షేక్ రఫీ, వేముల పార్థు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలి..

- జిల్లా పోలీసులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్
- ఎన్నికలకు ప్రణాళికా బద్ధంగా ముందస్తు చర్యలు చేపట్టాలి.

**ఒంగోలు, కలంకౌంటర్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులకు సిబ్బందికి బుధవారం స్థానిక డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ లో జిల్లా ఎస్పీ ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను ఎస్పీ స్వయంగా వివరించారు. ఎన్నికల ప్రక్రియ, విధి విధానాలు, ఎన్నికల నియమ నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, ఎలక్షన్ సంబంధిత చట్టాలు నేరాలు, అక్రమ ఆయుధాలు, మద్యం, నగదు ఇతర వస్తువు సీజు చేయు ప్రక్రియ, సమస్యాత్మక/అతి సమస్యాత్మక ప్రాంతాల సమాచారం, అక్కడ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల విధుల నిర్వహణలో పోలీసులకు ఉన్న సందేహాలను ఎస్పీ నివృత్తి చేసారు.

# భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి సహకరించాలి.

- కేంద్రమంత్రికి కమిటీ సభ్యులు వినతి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు, స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి వైసీపీ పాలకులు సృష్టిస్తున్న అవరోధాలు తొలగించండి అంటూ కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ జలమార్గాలు పర్యాటక శాఖ మంత్రి, శ్రీపాద యశో నాయక్ కు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ సభ్యులు బుధవారం పామర్రు లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది, సోడిశెట్టి బాలాజీ రావు మీడియాతో మాట్లాడుతూ. స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థలం కేటాయించి, యూనియన్ బ్యాంక్ 40 కోట్ల రూపాయల పైబడిన వ్యయంతో ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా భవనం నిర్మిస్తామంటే మచిలీపట్నంలో వైసిపి పాలకులు గత రెండు సంవత్సరాల పైబడిన కాలం నుండి ఆ భవనానికి అడ్డు తగులుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి , శ్రీపాద యశో నాయక్ కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా పామర్రు లో కలిసి పట్టాభి స్మారక భవనానికి జరుగుతున్న అన్యాయాన్ని కేంద్రమంత్రికి వివరించి వినతిపత్రం ఇవ్వగా, కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టాభి మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, ఎం వెంకటేశ్వరరావు, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి నివారణకు విహారయాత్రలు ఎంతో దోహదపడతాయి..



**విశాఖపట్నం, కలంకౌంటర్ :** ఒత్తిడి నివారణకు, క్షేత్రస్థాయి పరిజ్ఞానానికి విహారయాత్రలు ఎంతో అవసరం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి. ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సి.ఇ.సి. మరియు ఎం.ఇ.సి. చదువుతున్న విద్యార్థినులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ– ఆత్మీయ బంధాలకు, మానసిక ఉల్లాసానికి విహార యాత్రలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యలో భాగంగా ఇటువంటి యాత్రలను ప్రతి కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం అధ్యాపకులు శ్రీ బి.పి.రాజు, అబీదా బేగం, వై. అనసూయా దేవి నాయకత్వంలో విద్యార్థినులు మధురవాడలోని శిల్పారామం, కైలాసగిరి, భీమునిపట్నం, వుడా పార్కు మరియు విశాఖ మ్యూజియం లను సందర్శించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థినులు ప్రసంగించారు. అనంతరం అధ్యాపకులను, విద్యార్థినులను జ్ఞాపికలతో సత్కరించారు.

# టి ఆర్ ఆర్ లో సంక్రాంతి సంబరాలు



**కందుకూరు,కలంకౌంటర్ :** టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మహిళా సాధికారత విభాగం తరపున కళాశాలలో ముగ్గుల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్ భోగిమంటలు మొదలగు కార్యక్రమాలు జరపడం జరిగింది విద్యార్థులు రంగురంగుల ముగ్గులు చేసి మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేటట్లు వేడుకలను నిర్వహించడం జరిగింది . అదేవిధంగా వివిధ రకాలైన సాంప్రదాయ వంటలను తయారు చేసి విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు వారు తయారు చేసినటువంటి వంటలకు గాను ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది ముగ్గుల పోటీలలో కూడా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. విద్యార్థులు భోగిమంటలు మొదలగు సంబరాలతో సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరిగింది క్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఎం రవి కుమార్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం



**సింహాచలం,కలంకౌంటర్ :** సింహాచలం నరసింహస్వామి వారి నిత్యాన్న ప్రసాదం నకు విశాఖ పట్నం చెందిన మురళి దంపతుల కుమారుడు శ్రీనివాస్ శ్రీహర్ష ఒక లక్ష 116 రూపాయలు ఆలయ పర్యవేక్షణ అధికారి రమణకు చెక్కు రూపంలో అందించారు వీరికి స్వామివారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనము ఇచ్చి శేష వస్త్రంతో సత్కరించి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.



**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంపలగూడెం మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గోగులమూడి శ్రీలక్ష్మి, జడ్పిటిసి కోట శామ్యూల్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.**

–గంపలగూడెం (ఎన్ టీ ఆర్ జిల్లా),కలంకౌంటర్ :

# కోడి పందాలు వద్దు.. సాంప్రదాయ క్రీడలు ముద్దు..

- గంపలగూడెం ఎస్ ఐ. రాంబాబు



**గంపలగూడెం (ఎన్ టీ ఆర్ జిల్లా),కలంకౌంటర్ :** గంపలగూడెం మండల పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ తెలుగువారి సాంప్రదాయ ఆటల ను ప్రోత్సహించాలని యువత సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట, గుండాట మొదలగు జూద క్రీడల వైపు వెళ్లకుండా తల్లితండ్రులు చర్యలు తీసుకోవాలి అని సంప్రదయ క్రీడలు అయిన కబడి, వాలీబాల్ మరియు ముగ్గుల పోటీలను ప్రోత్సహించాలని, డబ్బులను పణంగా పెట్టి కోడిపందాలు , పేకాటలు ఆడరాదని అటువంటి చర్యలను ప్రజలు ప్రోత్సహించరాదని, ఆటువంటి జూద క్రీడ ఆటలు ఆడేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని ప్రజలందరూ కుటుంబ సభ్యుల తో సంతోషం గా సంక్రాతి పండుగ జరుపుకోవాలి అని ఊటుకురు, పెనుగొలను గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గంపలగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. రాంబాబు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ స్వామివారి నిత్యాన్న ప్రసాదం నకు మాధవధార విశాఖపట్నం చెందిన వి. శ్రీరామ్ జయలక్ష్మి దంపతులు లక్ష రూపాయలు నగదు రూపంలో అన్నదానం సహాయ కార్య నిర్వహణ అధికారి పాలూరి నర్సింగరావుకు అందించారు వీరికి స్వామివారి దర్శనము అనంతరము వేద పండించే వేద ఆశీర్వచనము ఇచ్చి శేష వస్త్రంతో సత్కరించి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు వీరికి లక్ష రూపాయలు విరాళము బాండ్ అందజేశారు

**–విశాఖపట్నం,కలంకౌంటర్ :**





బుధవారం పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో చర్చలు జరుపుతున్న మంత్రుల బృందం

–అమరావతి,కలంకౌంటర్ :





మచిలీపట్నం మండలం గుండుపాలెం లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లో పేర్ని కిట్టు

–మచిలీపట్నం,కలంకౌంటర్ :

# టికెట్ల కేటాయింపులో బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి

● ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్



**విజయవాడ,కలంకౌంటర్ :** రానున్న ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో బీసీ సామాజిక వర్గానికి అన్ని పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బీసీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ శ్రీకాకుళం ఎంపీ టికెట్ ను పలాస ఎమ్మెల్యే టికెట్ ను బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని కోరారు. ఉత్తరాంధ్ర జనాభాలో 70శాతం పైగా బీసీలు ఉన్నారని బీసీల హక్కులు , బీసీల మనోభావాలను పార్టీలన్నీ గౌరవించాలని పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో పర్యటించి ప్రతి జిల్లాలోనూ సగానికి పైగా బీసీలకు సీట్లు కేటాయించాలని అంశంపై బీసీల ఆత్మీయ సమావేశంలో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల దాటుతున్నా బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉంటున్నారని, చట్టసభలలో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు వచ్చినప్పుడు మాత్రమే బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు బీసీల పక్షపాతిగా గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు బీసీల ఆర్థిక బలోపానికి ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు. బీసీలకు రాజ్యాధికారంలో 65శాతం పైగా వాటా కేటాయించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుంది సర్పంచ్ స్థాయి నుంచి రాజ్యసభ స్థానాల వరకు మంత్రి మండలి ఎమ్మెల్సీలుగా బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. బీసీల ఆత్మ గౌరవాన్ని గౌరవించిన జగన్మోహన్ రెడ్డికి బీసీలందరూ అండగా నిలబడాలని కోరారు. గతంలో రాజ్యసభ సీట్లు వందల కోట్లకి అమ్ముకున్న చరిత్ర చంద్రబాబు నాయుడు అయితే అదే రాజ్యసభ సీట్లను నలుగురికి బీసీలకు ఇచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిదని, బీసీల ఉద్యమకారుడు ఆర్ కృష్ణయ్య సేవలను గుర్తించి వందల కోట్లు విలువచేసే రాజ్యసభను ఆర్ కృష్ణయ్య కి ఇవ్వడం అనేది బీసీల మీద జగన్మోహన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలో 70శాతం పైగా బీసీలు ఉన్నందున బీసీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. శ్రీకాకుళం ఎంపీ టికెట్, పలాస ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ దుంపల వెంకట రవి కిరణ్ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీ రాణి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి గోవింద్, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, పలు కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి సిద్ధం

● తుదిమెరుగుల్లో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్మృతివనం



**విజయవాడ,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్వరాజ్ మైదానంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ స్మృతి వనం తుది దశ పనులు పరిశీలించారు. అంగరంగ వైభవంగా, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ స్మృతి వనం తుది దశ పనులు దగ్గరుండి పరిశీలించి నాణ్యత ప్రమాణాలు లోపించకుండా సత్వరగా మిగిలిన పనులను పూర్తి చేయాలని, మరోవైపు ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రధమ ముఖద్వారం నందు సాండ్ స్టోన్ పాలిషింగ్ పనులు సత్వరమే పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేయాలని ప్రాజెక్ట్ మేనేజర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో నడిబొడ్డున 19 ఎకరాల విస్తరణలో అంబేడ్కర్ స్మృతివనంలోని మ్యూజియంలో ప్రదర్శించే ఛాయాచిత్రాలు, కళాఖండాలు అంబేద్కర్ ఆయన చిన్నతనంలో చేసిన కృషిని మరియు దేశంలో అత్యంత గౌరవమైన నాయకుడిలా మారడానికి తన మార్గంలో అడ్డంకులను ఎలా అధిగమించారో తెలియజేస్తాయని, అంబేద్కర్ జీవితంలో ముఖ్యమైన సంఘటనను ప్రదర్శించడానికి పార్కు వద్ద ఆధునిక ఏర్ కండిషన్ థియేటర్, మ్యూజియం, లైబ్రరీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# అధైర్యపడొద్దు..మీకు మేమున్నాం

● బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా ● ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 5 కుటుంబాలకు పరామర్శ ● ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందజేత



**ఎమ్మిగనూరు ,కలంకౌంటర్ :** స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేయడం తట్టుకోలేక, మనస్తాపానికి గురై చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు నారా భువనేశ్వరీ బాసటగా నిలిచారు. బాధిత కుటుంబాలను అధైర్యపడొద్దు..మీకు మేమున్నాం అని భరోసా ఇచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బాధిత కుటుంబాలను భువనేశ్వరి బుధవారం పరామర్శించారు. నియోజక వర్గంలోని నందవరం మండలం, మాచపురం గ్రామంలో పార్టీ కార్యకర్త హనుమంతు(63) గుండెపోటుతో 24-10-2023న మృతిచెందారు. హనుమంతు భార్య పార్వతి, కుమారులు వెంకటేష్, వెంకటరాముడు, ఈశ్వరప్ప, శ్రీనివాసులు, కుమార్తె హేమలతలను ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించారు. అనంతరం నందవరం మండలం, ముగతి గ్రామంలో మాదిగ నాగరాజు(50) కుటుంబాన్ని పరామర్శించారు. నాగరాజు 23-09-2023న గుండెపోటుతో మృతిచెందారు. నాగరాజు భార్య లలితాంబ, కుమారుడు రమేష్, కుమార్తె ప్రియాంకలను భువనేశ్వరి ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించారు. అనంతరం గోనెగండ్ల మండలం, బండమీది అగ్రహారం గ్రామంలో 12-09-2023న గుండెపోటుతో మృతిచెందిన సుధాకర్ నాయుడు(40) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. సుధాకర్ నాయుడు భార్య రాధమ్మ, కుమారుడు హరికృష్ణ, కుమార్తెలు పుష్పవతి, రమాదేవి లను ఓదార్చారు. అనంతరం గోనెగండ్ల మండలం అల్వాల గ్రామంలో ఆరెకంటి ఈరన్న(45) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక ఈరన్న 10-09-2023న గుండెపోటుతో మృతిచెందారు. ఈరన్న భార్య కర్రిఅక్క, కుమారులు రమేష్, జాన్, రవికుమార్ లను పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందించారు. అనంతరం గోనెగండ్ల మండలం, ఎర్రబాడు గ్రామంలో పార్టీ కార్యకర్త కౌలుట్లయ్య(60) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. కౌలుట్లయ్య 18-09-2023న గుండెపోటుతో మృతిచెందారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఓర్వకల్లు విమానాశ్రయం నుండి హైదరాబాద్ కు తిరిగి వెళ్లారు. కర్నూలుజిల్లా రెండ్రోజుల పర్యటనలో భువనేశ్వరి వెంట జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కౌన్సిల్ లో అప్రజాస్వామికం

● జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ కార్మికులు సమస్యలు మీద ప్రస్తావించిన సమాధానం ఇవ్వలేదు, బడ్జెట్ సమావేశం మధ్యలో కమిషనర్ వెళ్లిపోవడం పై ప్రశ్నించినందుకు జనసేన కార్పొరేటర్ నైన తనను మేయర్ హరి వెంకట కుమారి ఏకపక్ష నిర్ణయం తో సస్పెండ్ చెయ్యడం చాలా అన్యాయం అని దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకుడు, జీవీఎంసీ 32 వ వార్డ్ కార్పొరేటర్ కందుల నాగరాజు విచారం వ్యక్తం చేశారు. . ఈ విషయం పై పోరాటం చేస్తామని ప్రకటించారు. జీవీఎంసీ జనసేన ఫ్లోర్ లీడర్ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ ఆమోదించడం లేదు అని ప్రకటించారు. షాడో మేయర్ చేతిలో జీ వీ ఎం సీ అవినీతి కూపంలో కూరుకుపోయింది. పలు అంశాల్లో తీర్మానం చేస్తున్నారు. కొన్ని పనులు ఎందుకు ఆగుతున్నాయి. మేయర్ వార్డులో మాత్రమే వందల కోట్లతో పనులు చేస్తున్నారు. పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారు, వారి కోసం ప్రశ్నిస్తే, మేయర్ బడ్జెట్ ఆమోదిస్తే చర్చిద్దాం అంటున్నారు. కమిషనర్ అర్ధాంతరంగా వెళ్లిపోవడం అన్యాయం. తన వార్డులో రూ. 32 లక్షలతో చేట్టిన కళ్యాణ మండపం పనులు ఆపేశారని మండి పడ్డారు. ఈ విషయాన్ని జనసేన అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఎం.పి.నిధులు రూ.10 కోట్లు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలి అని డిమాండ్ చేశారు. సిరిపురంలో రూ.83 కోట్లకు టి డి ఆర్ ఎలా ఇచ్చారు అని ప్రశ్నించారు..మేయర్ వార్డుకు గతంలో కోటిన్నర ఇస్తాము అన్నారు, ఇప్పుడు రెండు కోట్లు ఇస్తామనీ మభ్య పెడుతున్నారు. సంక్రాంతి చేయడం లేదు. కార్మికులకు గురువారం తన నివాసంలో నిత్యావసరాలు పంపిణీ చేస్తాము అన్నారు. జన సేన ఫ్లోర్ లీడర్, 33 వార్డు కార్పొరేటర్ భీసెట్టి వసంత లక్ష్మి మాట్లాడుతూ, అంకెల గారడీ బడ్జెట్ అని , వైసీపీ నేతలు దోచుకోవడానికి బడ్జెట్ తయారు చేశారు అన్నారు. అన్నివార్డులలో అభివృద్ధి చేశామని చెబుతున్నారు. ఈ బడ్జెట్ లో గతం కన్నా 10 శాతం పెంచామన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ జన సేన ప్రభుత్వం వస్తుంది అన్నారు. పారిశుధ్య కార్మికులు సమ్మె మీద ప్రభుత్వం స్పందన లేదు, మేయర్ కూడా స్పందించకుంటే అఖిల పక్షం ఆధ్వర్యంలో మహా ధర్నా చేస్తామన్నారు. 39 వార్డు కార్పొరేటర్ మహ్మద్ సాదిక్ మాట్లాడుతూ, నాగరాజు సస్పెన్షన్ అన్యాయం అని మండి పడ్డారు. కమిషనర్ అర్ధాంతరంగా వెళ్లిపోవడం అన్యాయం, ఆయనకు నోటీసు ఇవ్వాలి అన్నారు. కౌన్సిల్ కి అవమానం జరిగిందని మండి పడ్డారు. అవిశ్వాసం ప్రవేశ పెడతాము. పోర్ట్ నుంచి రావల్సిన 51 శాతం నిధులు కోసం పాలకవర్గం కృషి చేయాలని కోరారు.

# ఎస్మా లాంటి చట్టాలు ఎన్ని ఉపయోగించిన అంగన్వాడి పోరాట పట్టినకు ప్రభుత్వం దిగి రాక తప్పదు

● జి వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా కార్యదర్శి హెచ్చరిక



**కందుకూరు,కలంకౌంటర్ :** అంగన్వాడి ఆందోళన 30వ రోజుకు చేరుకుంది. ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని, ఉలవపాడు గుడ్లూరు లింగసముద్రం మండలాల వర్కర్లు హెల్పర్లు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన, అంగన్వాడీలు భయపడేది లేదని అంగన్వాడీల పోరాట పటిమకు ప్రభుత్వం దిగిరాక తప్పదని ఆయన హెచ్చరిక చేశారు. గతంలో కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయులపై కక్షగట్టి కక్ష సాధింపు చర్యలు చేపట్టిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాదించలేదని మట్టి కరచి పోయారని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. ఒకపక్క అంగన్వాడీలతో చర్చలు జరుపుతామంటూ మరొకపక్క బెదిరింపు నోటీసులు పంపడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. మహిళలని చూడకుండా అర్ధరాత్రి పూట వాళ్ళ ఇళ్లకు వెళ్లి నోటీసులు తీసుకుని బెదిరించడం తీసుకోకపోతే మంచాల మీద విసిరి పారేయడం గోడకు అంటించడం ఇలాంటి చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్య హక్కులు తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. అర్ధరాత్రి పూట మహిళలవద్దకు పోవడం నేరం కాదా, వాళ్లను హింసించడం చట్టరీత్యా నేరం. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రభుత్వం పంతాలకు పట్టింపులకు పోకుండా, చర్చలకు పిలిచి వారి న్యాయమైన కనీస వేతనం 26000 ఇవ్వాలని గ్రాడ్యుటి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు జి వి బి కుమార్ కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇంద్రావతి గుడ్లూరు లింగసముద్రం సిఐటియు మండల అధ్యక్షులు ఎస్కే పద్మజ బీమార్తమ్మ సెక్టార్ లీడర్లు సిహెచ్ పద్మజ ఎం పద్మ డి రమాదేవి బి మార్తమ్మ కామాక్షి ప్రసన్న ఎస్కే అమీర్నిసా కృష్ణకుమారి, సిహెచ్ రమాదేవి ప్రభావతి, కోటేశ్వరి, కుమారి బి వరలక్ష్మి, ఎస్.కె సాహిన ఆర్ సుమ జి ఎస్తేరమ్మ కే ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామ అక్షతల శోభాయాత్రలో పాల్గొనడం ఎంతో అదృష్టం - దేవకి

● ఘనంగా జరిగిన శోభాయాత్ర



**కనిగిరి, కలంకౌంటర్ :** శ్రీరామ అక్షితల శోభాయాత్రలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని వాసవి సత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 22వ తారీఖున అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా కనిగిరి పట్టణంలో బొడ్డు చావిడి వద్ద ఉన్న రామాలయం దగ్గర నుంచి శ్రీరాముని అక్షితల శోభాయాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవకి వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీరామ అక్షితల శోభాయాత్రలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట రోజు ప్రతి ఒక్కరూ సాంప్రదాయ దుస్తులు ధరించి, శ్రీరామ నామ జపం చేస్తూ, దగ్గరలో ఉన్న రామ మందిరాల్లో ప్రాణ ప్రతిష్ట జరిగే సమయంలో ఉండాలని, ప్రాణ ప్రతిష్ట అనంతరం ప్రతి ఒక్కరిలో అక్షింతలు తలపై వేసుకోవాలని, సాయంత్రం ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని దేవకి తెలిపారు. కనిగిరి పట్టణంలో ప్రతి ఇంటిపైన శ్రీరామ అని రాపిస్తామని దేవకి అన్నారు. త్వరలోనే అక్షితలు ప్రతి ఇంటికి పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా విభాగ్, రామాలయ చైర్మన్ బచ్చు వెంగయ్య, కొలపర్తి శ్రీనివాసరావు, వెంగళరావు, శ్రీ రామకృష్ణ, ఏ అనిల్, ఏ చెంచులు, వెలుగూరి చంద్ర, ఎం శేఖర్, కొలపర్తి వెంకటస్వామి, ఆర్యవైశ్య జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కనుమర్లపూడి లక్ష్మీ మోహన్, ఉప్పల గౌతమి, పేరూరు స్వాతి, చెక్క లతా, జొన్నలగడ్డ ఆదిలక్ష్మి, గర్రె శిరీష, వాకిచర్లరమాదేవి,మామిడి పద్మతదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com